## బాలికలంతా సఖి సమావేశాలకు హాజరుకావాలి

### కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: బాలికలను రక్షిద్దాం, బాలికలను చదివిద్దాం అనే నినాదం తో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా జరిగింది. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియ లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు కలెక్టర్ సూర్యకుమారి, ఎం.ఎల్.సి రఘు వర్మ, బాలల హక్కుల చైర్మన్ కేసలి అప్పారావు, మేయర్ విజయలక్ష్మి, సిడబ్లుసి చైర్పర్సన్ హిమ బిందు తదితర వక్తలు తమ సందేశాలను అందించారు. బాలికల జననములను ప్రేమతో, వాత్సల్యం తో స్వాగతించాలని, వారి హక్కులకల్పనకు, పురోభివృద్ధికి పాటు పడవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమానికి జ్యోతిని వెలిగించి ప్రారంభించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లలకు జీవితం సెటిల్ అవ్వడం అంటే పెళ్లి మాత్రమేనని భావించకూడదని, మంచి చదువు, మంచి ఆలోచన, తెలివితేటలు ఉండాలని అన్నారు. ఆడపిల్లలు బాగా చదువుకోవాలని, మంచి ఆహారాన్ని తిని ఆరోగ్యంగా, బలంగా, ఆత్మస్థైర్యంతో ఉండాలని అన్నారు. సఖీ సమావేశాల్లో పలు అంశాలు చర్చిస్తున్నారని, అమ్మాయిలకు ఉపయోగపడే అనేక అంశాలు అవగతంచేసుకోవచ్చునని, ఈ సమావేశాలకు బాలికలు, మహిళలు తప్పక హాజరుకావాలని అన్నారు. బాలికలు రక్త పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలని, శాసనమండలి సభ్యులు రఘువర్మ మాట్లాడుతూ అడపిల్లలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో తిరగడంలో పురుషుల సహకారం అవసరమని తెలిపారు. భారతీయ సంస్కృతి 2 వేల సంవత్సరాలైనా చెక్కు చెదరకుండ ఉందంటే అది భారతీయ స్త్రీ వల్లనే నని ఇటీవల కేంబ్రిడ్జి యూనివర్సిటీ పరిశోధనలో తెలియజేశారని, అంతటి ఘనత ఉన్న మన సంస్కృతిని నిలపడంలో స్త్రీ ప్రముఖ పాత్ర వహించడం గొప్ప విషయమన్నారు. బాలల హక్కు చైర్మన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ స్త్రీ ఒకప్పటి కంటే ప్రస్తుతం చైతన్యం చెంది ఉన్నారని, అన్ని రంగాల్లో పురుషులతో పాటు స్త్రీలు అభివృద్ధి చెందుతూ పురుషులకే సవాళ్ళను విసురుతున్నారన్నారు. పలు పరీక్షల్లో టాప్ 10 లో బాలికలే ఎక్కువగా నిలుస్తున్నారని, ప్రభుత్వం కూడా బాలికలకు అనేక అవకాశాలను కల్పిస్తోందని అన్నారు. మేయర్ వి.విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యా వైద్యం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారని, వాటిని బాలికలంతా సద్వినియోగం చేసుకొని ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థినులు బాలికల స్వయం రక్షణకు చేపట్టవలసిన ప్రదర్శించిన పలు స్కిట్లు, నాటికలు సందేశాత్మకంగా నిలిచాయి. ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ లు ఎలా ఉంటాయనే అంశాలను, వజాటి నుండి ఎలా తనను తాను రక్షించుకోవాలనే అంశాలపై లఘు నాటికలు ప్రదర్శించారు. మహాకవి గురజాడ విరచితమైన పుత్తడి బొమ్మ పూర్ణమ్మ బుర్రకథ రూపం లో ప్రదర్శిస్తూ చిన్నారులు అభినయించిన తీరు ఆకట్టుకుంది. సమావేశానికి ఐసిడిఎస్ పీడీ శాంతకుమారి అధ్యక్షత వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రమణ కుమారి, జిల్లా అధికారులు, పెద్ద సఖ్య లో విద్యార్థినులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం గా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. బొబ్బిలి పురపాలక సంఘం 8వ సచివాలయం 14వ వార్డులో మంగళవారం 2వరోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యే శంబంగికి వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రతీ గడప గడపకు వెళ్లి మూడేళ్ళ పాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రతీ పేదవాడు ఏ పార్టీలో ఉన్నాసరే వారికి సంక్షేమ పథకాలు అందేవిధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, మండల పార్టీ అధ్యకులు శంబంగి వేణుగోపాలనాయుడు,వైస్ చైర్మన్లు గోళగాన రమాదేవి, చెలికాని మురళీకృష్ణ,బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తెంటు పార్వతి, వార్డు కౌన్సిలర్ సిరా శ్రీలక్ష్మి,మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో నిలుస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్

### ఎస్కోట ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-వేపాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలులో ఆర్థిక ప్రగతిపై కృషిచేసి దేశ చరిత్రలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిలుస్తున్నారని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని సోంపురం గ్రామంలో 155వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి గడపకు తిరిగేందుకు కాశీపురపు వీధిలోకి వెళ్ళగా ఎమ్మెల్యేకు సాదరంగా స్వాగతం పలికి ఎమ్మెల్యేచే కేకు కట్ చేశారు. అలాగే ప్రతి గడపకి తిరిగి వారి సమస్యలపై ఆరా తీసి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా చూడాలని సచివాలయ సిబ్బందికి వాలంటీర్లకు సూచించారు. పరిష్కారంకాని సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి వాలంటీర్లకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు వైస్ ఎంపీపీ ఆడపా ఈశ్వరరావు, ఎంపీటీసీలు ఆకుల సత్యనారాయణ తొండవరపు వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గి బాబు, నాయకులు భోజంకి రామునాయుడు, బుద్ధ అప్పలనాయుడు, ద్వారపూడి గంగునాయుడు, కండిపల్లి పెద్దనాయుడు నిరుజోగి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలపై అవగాహన

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో మంగళవారం అంతర్జాతీయ చిరుధాన్యాలు సంవత్సరం సందర్భంగా ఆంధ్రపదేశ్ ప్రభుత్వం చిరుధాన్యాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో అరసబలగ గ్రామం లో చిరు ధాన్యాల సాగు, పోషక విలువలు తెలియజేస్తూ, రాలీ మరియు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయిరాం, హెడ్ మాష్టర్, విజయనగరం రైతు శిక్షణ కేంద్రం ఏఓ గోవిందమ్మ , మండల వ్యవసాయ అధికారి సునీల్ కుమార్, ఏఈఓ ఇందిరా, వీహెచ్ ఏ సాయి భార్గవి, ప్రకృతి వ్యవసాయం సహాయకులు సింహాద్రి నాయుడు, రైతులు, మహిళలు ,పిల్లలు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను ఎదగనిద్దాం.. చదవనిద్దాం...

### దిశ మహిళా డిఎస్పీ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: ఆడ పిల్లలను మగవాళ్ళతో సమానంగా ఎదగనిద్దాం... చదవనిద్దామని, మహిళల స్వేచ్ఛకు భంగం కలగకుండా వారికి సమాన హక్కులను కల్పించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దిశ డిఎస్పి ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా చైల్డ్ రైట్స్‌ఫోరం ప్రత్యేకంగా రూపొందించిన గోడ పత్రికలను మంగళవారం దిశ మహిళా పోలీసు స్టేషనులో డిఎస్పీ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ బాలికల రక్షణ, భద్రతకు పోలీసుశాఖ ఎన్నో చర్యలు చేపడుతుందన్నారు. ఆడపిల్లల పట్ల తల్లిదండ్రులు వివక్ష చూపొద్దని, ఇరువురిని సమాన దృష్టితో చూడాలని, మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలకు కూడా అవకాశాలు కల్పించి, ప్రేమను పంచాలన్నారు. జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరం చైర్మన్ పెంకి చిట్టిబాబు మాట్లాడుతూ ఆడపిల్లలను బ్రతకనివ్వడం ద్వారానే సమాజం వృద్ధి చెందుతున్నారు. ఈ సృష్టికి మూలమైన స్త్రీలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాలికలు హక్కులు, రక్షణకు, భద్రతకు విఘాతం కలిగినపుడు అందుకు బాధ్యులైన వారిపై న్యాయపరమైన చర్యలు చేపట్టేందుకు చట్టాలు కూడా అమలులో ఉన్నాయన్నారు. బాలికల రక్షణ పొందే హక్కుల్లో భాగంగా బాల్య వివాహాలను, వారిపై లైంగిక వేధింపులను నియంత్రించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో దిశ మహిళా పిఎస్ ఎస్ఐలు కే.టి.ఆర్. లక్ష్మి, కె.వి. నరసింహారావు, చదలవాడ ప్రసాద్, మోంట్ ఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ కో-ఆర్డినేటరు కె. వరలక్ష్మి, సమాజ చైతన్య వేదిక ప్రతినిధి పీరుబండి సత్యవతి, జెమ్.జె.డైరెక్టరు జొన్నాడ చిన్నారావు, విద్యాసాగర్, మహిళా సంఘాల ప్రతినిధులుచింత జ్యోతి, ఎస్. పార్వతి, బాలికలు పాల్గొన్నారు.

## 28న రేగిడిలో మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-రేగిడి,: స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈనెల 28 ఉదయం 10 గంటలకు ఎంపీపీ ధార అప్పల నరసమ్మ, అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లుఎంపీడీవో గన్నవరపు కాశీ విశ్వనాథరావు తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు.. ఎంపీటీసీలు, మండల స్థాయి నాయకులు, సర్పంచులు తప్పక హాజరు కావాలనికోరారు. వివిధ శాఖ అధికారులు పూర్తి సమాచారంతో మండల సమావేశానికి హాజరు కావాలన్నారు.హాజరుకాని అధికారులపై చర్యలు తప్పవని అన్నారు.

## జిల్లా ఉత్తమ బీఎల్ఓగా జి.శ్రీనివాసరావు

### రాష్ట్ర గవర్నర్ చే నేడు అవార్డు ప్రదానోత్సవం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: జిల్లా స్థాయిలో ఉత్తమ బి.ఎల్.ఓగా (పీఎస్-41) ఎస్.కోట మండలం, మామిడిపల్లి గ్రామానికి చెందిన జి.శ్రీనివాసరావు ఎంపికయ్యారని ఎన్నికల డిప్యూటీ తహాశీల్దార్ లక్ష్మి మంగళవారం తెలిపారు. ఈ నెల 25న విజయవాడలో నిర్వహించనున్న 13వ జాతీయ ఓటర్ల దినోత్సవ ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన చేతుల మీదుగా ఉత్తమ బి.ఎల్.ఓ అవార్డును శ్రీనివాసరావు అందుకోనున్నారు. ఉత్తమ బి.ఎల్.ఓ గా జిల్లా స్థాయి అవార్డు అందుకోనున్న శ్రీనివాసరావును తహాశీల్దార్ డి.శ్రీనివాసరావు, ఉప తహాశీల్దార్ లక్ష్మీ, ఎన్నికల అధికారులు, సిబ్బంది అభినందించారు.

## నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం : తహాశీల్దార్

విశాలాంధ్ర-వంగర: బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు మండల కేంద్రం వంగర లో బుదవారం నాడు ఓటు తాలూ కా ప్రాముఖ్యత, తదితర వాటిపై సమావేశం, ర్యాలీలు నిర్వహించ నున్నట్లు తహాశీల్దార్ ఐజాక్ తెలియజేశారు. ఓటు ఎంతో విలువైనదని, అర్హులైన 18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటును కల్పించు (చేర్పించు)కోవాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య సమాజంలో మనకు ఉన్న అత్యంత ప్రభావ వంతమైన అహింసా సాధనం కనుక మనం దానిని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలన్నారు. పూర్వీకుల పోరాటాలు ఫలించలేదని మీరు మీ గొంతులను వినిపించడం ద్వారా వారికి చూపిస్తున్నారు.

మన నిజమైన శక్తిని వినియో గించుకోవడానికి ముందు మనం చేయవలసిన చివరి చర్య ఓటింగ్ (బియాన్స్) బహుశామనమందరం సమానంగా సృష్టించబడ్డాము. కానీ మనమందరం ఓట్లు వేసే వరకు, మనం నిజంగా సమానంగా ఉండము. కావున సంకోచించకండి. మనం ఓటు వేసినప్పుడు, మన అభిప్రాయాలు వినబడతాయి. మన విలువలు ఆచరణలో పెట్టబడతాయి. జనవరి 25న, 1950లో ఆ తేదీన ఏర్పాటైన భారత ఎన్నికల సంఘంఈ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ ఓటర్ల దినోత్సవం 2023ని జరుపుకుంటారు. నేషనల్ ఓటర్ల దినోత్సవం 2023 వేడుకనుయువకులను ప్రేరేపించడానికి భారత ప్రభుత్వం ఎంపికచేసింది. ప్రతి సంవత్సరం, ఈ ఈవెంట్‌ను గుర్తించడానికి వేరే పద్ధతినిఉపయోగిస్తారు. రాజకీయాల్లో యువకుల ప్రమేయాన్ని ప్రోత్సహించడమే కాకుండా ఓటు హక్కు యుఎస్ రాజ్యాంగం ద్వారా రక్షించబడిన ప్రాథమిక స్వేచ్ఛ అని కూడా నొక్కి చెబుతుంది.

## ఉద్యోగాల సాధనకై నిరుద్యోగ యువత ఐక్య ఉద్యమాలకు సిద్ధంకండి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: ప్రభుత్వ విద్య పరిరక్షణకై నిరుద్యోగ యువత ఉద్యోగాల సాధనకై దేశంలో ఉన్న విద్యార్థులు, యువకులు ఐక్యంగా ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఏఐఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య విద్యార్థులు యువ కులకు పిలుపునిచ్చారు. అమర్‌భవన్ లో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ సునీల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈశ్వరయ్య మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ కు భారతదేశంలో ఘనమైన పోరాటచరిత్ర ఉందన్నారు. పేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, స్కాలర్‌షిప్‌ల మంజూరు, కాస్మోటిక్ చార్జీల పెంపు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై నిరంతరం పోరాటాలు ఏఐఎస్ఎఫ్ సాగిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి. యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఓమ్మి రమణ బుగత అశోక్. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ సునీల్ ఎస్ నాగభూషణ్ వెలగాడ రాజేష్ కోట అప్పన్న బి రవికుమార్ సతీష్ పలువురు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## మాదకద్రవ్యాల నిషేధంతో ఉజ్వల భవిత

విశాలాంధ్ర-గరివిడి: స్థానిక గరివిడి, అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువ జయప్రసాద్ అధ్యక్షతన మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(అడిషనల్)అస్మా ఫర్హీన్ విజయనగరం నుండి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత గంజాయి, కొకైన్, హెరైయిన్,డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు అలవాటుపడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు సేవించిన వారిపై, విక్రయించే వారిపైన కఠిన చర్యలు ఉంటామన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు వీడియోస్, లఘు చిత్రాలద్వారా అవగాహన కల్పించారు. సీఐ పి. ఉమామ హేశ్వరరావు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అత్యంత బానిసైన విద్యార్థులు, యువత కాన్సర్, గుండె, ఊపిరితిత్తులు, మెదడుకు సంబంధించిన వివిధ వ్యాధుల బారినపడుతున్నారని తెలిపారు. హెూమియో వైద్యనిపుణులు డాక్టర్ దీప్తి నార్కోటిక్స్ డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్. వి.జాషువ జయప్రసాద్, డాక్టర్ మధు పీహెచ్‌సీ గరివిడి, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, ఏవో జి.అనిల్ కుమార్, వివిధ విభాగాధివతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

**పేరు మార్పు**

విజయనగరం జిల్లా శృంగవరపు కోట మండల కేంద్రంలో శ్రీ వాసవి చారిటబుల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న శ్రీ వాసవి పాఠశాల పేరును శ్రీ త్రినేత్ర పాఠశాలగా మార్చుకొనుచున్నాము. ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్నచో తెలియపరచగలరు.

జి. అరుణ
కరెస్పాండెంట్/సెక్రటరీ
శ్రీ వాసవి ఎడ్యుకేషనల్ సొసైటీ
గాంధీనగర్, 4వ లైన్
ఎస్.కోట, విజయనగరం జిల్లా

## బాలికా విద్యకు ప్రభుత్వ ప్రోత్సాహం

### వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-రాజాం: రాజాం నియోజకవర్గం గురవం కేజీబీవీ బాలికల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, రాజాం శాసనసభ్యులు కంబాల జోగులు, శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ బాలికా విద్య ప్రోత్సాహానికి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రజాసంక్షేమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిజగన్ మోహన్ రెడ్డి బాలికల చదువు ఆరోగ్యం అభివృద్ధి విషయంలో ప్రత్యేక దృష్టి సారించారని, అధిక నిధులు కేటాయించారని తెలిపారు. అంతేకాక బాలల భద్రత కోసము దిశ యాప్ ను ప్రవేశ పెట్టి,ప్రత్యేక చట్టం కూడా తీసుకొని రావడం కోసము చర్యలు చేపడుతున్నారని చెప్పారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు, డిజిటల్ తరగతులు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతుందన్నారు. బాలికలు కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడానికి అధికారులు, ప్రజా ప్రతినిదులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పలాస వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కెవి సూర్యనారాయణరాజు (పులిరాజు), శ్రీకాకుళం జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ సిరిపురం జగన్ మోహన్‌రావు, ఆర్ వి ఎం పి ఓ స్వామి నాయుడు పాల్గొన్నారు.



## ప్రణాళికాబద్ధంగా గృహ నిర్మాణాలు జరగాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం/కొమరాడ: గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని అందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ అదేశించారు. కొమరాడ మండలం గృహ నిర్మాణాలపై మంగళ వారం కొమరాడ మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ సహాయకులుతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ వేగవంతం కావాలన్నారు. అందుకు అవసరమైన గృహ నిర్మాణ సామగ్రి ముందుగా సమకూర్చుకోవాలని ఆయన సూచించారు. కొరతగా ఉన్న సామగ్రిపై దృష్టి సారించాలని, వాటిని వెంటనే సేకరించాలని అన్నారు. లబ్దిదారులను గృహ నిర్మాణంపై ఎప్పటికప్పుడు సంసిద్ధులను చేయాలని సూచించారు. నెలాఖరు నాటికి ప్రగతి స్పష్టంగా కనిపించాలని ఆయన ఆదేశించారు. జగనన్న కాలనీలలో సౌకర్యాలు సమకూర్చాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం పేదలందరికీ ఇల్లు కల్పించాలని ధృఢ సంకల్పంతో ఉందని దానిని నెరవేర్చాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాదాన్యత గుర్తించి లబ్దిదారులను సమాయత్తం చేయాలని ఆయన సూచించారు. స్థలం, ఇల్లు లక్షలాది రూపాయల విలువ చేస్తుందని ఆయన పేర్కొంటూ లబ్దిదారులకు వివరించాలని అన్నారు. మండలంలోని ఇంజినీరింగ్ సహాయకులు పూర్తి శ్రద్ధ వహించాలని, లక్ష్యాలను సాధించాలని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ డిఇ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

### బందలుప్పి పిహెచ్‌సి వైద్యాధికారి శ్రీకాంత్



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్:ఆరోగ్యపట్ల ప్రజలు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని బందలుప్పి వైద్యాధికారి పి.శ్రీకాంత్ అన్నారు. మండలంలో జమ్మిడివలస గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రామ్ బందలుప్పి పి.హెచ్.సి. వైద్యాధికారి పి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 సంవ త్సరాలు అపైబడి వారికి, బిపి,షుగర్,దీర్ఘకాలిక వ్యాధులు శోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. అన్ని వైద్య పరీక్షలు చేసి వారికి కావలసిన మందులు ఇవ్వడం జరిగింది. అదే విధంగా గర్భిణీలలు,బాలి%శీ%తలు, చిన్న పిల్లలు షుగర్ బిపి వారికి వైద్య సేవలు అందించుతున్నం. అంగన్వాడి పిల్లలుకి అంగన్వాడి కేంద్రాలుకి వెళ్ళి పిల్లల ఆరోగ్య వివరాలు అడిగి వారికి కావలసి మందులు ఇస్తు జాగ్రతలు తీసుకోవాలి అని సూచించుతున్నం. ప్రజలు అందరు ఈ వైద్యసేవలు వినియెగించుకోవాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్జి రాజేంద్రప్రసాద్, వైద్య సిబ్బంది, 104 సిబ్బంది ఆనందరావు, సంతోష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శంబర పోలమాంబ జాతర

### -పెద్దఎత్తున తరలివచ్చిన భక్తజనం -సజావుగా సిరిమానోత్సవం

విశాలాంధ్ర-మక్కువ/పార్వతీపురం: మన్యం జిల్లాలోనేగాక ఉత్తరాంధ్ర ప్రాంతాల ఆరాధ్యదైవమైన శంబర పోలమాంబతల్లి సిరిమానోత్సవం మంగళవారంనాడు ఘనంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు పోటెత్తారు. తల్లిని చీర, గాజులు, పసుపు కుంకుమలతో పూజించి చల్లగా చూడాలని పూజలు నిర్వహించారు. ఉత్సవంలో ప్రధానమైన ఘట్టంగా సిరిమానోత్సవాన్ని చెప్పవచ్చును. దీన్నిచూడదానికి ఉత్తరాంధ్ర జిల్లాలనుండే గాక ఒడిశా, ఛత్తీస్ ఘడ్, తెలంగాణనుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. మధ్యాహ్నం జన్నివీధిలో ఉండే ప్రధానగుడిలో పూజలను నిర్వహించిన అనంతరం సిరి మానురథంను జన్నిపేకాపు రామారావు అధిష్టించారు. గిరడ, కరణం, నాయుడు కుటుంబ సభ్యుల ఇళ్లవద్ద తొలిపూజలకు ఆగి,అనంతరం పసుకు వీధి, ఎస్సీకాలనీ, గొల్లవీధి, గాంధీనగర్ మీదుగా తిరిగి ఆలయంముందు నడివీధిలో నిలిపివేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగుచర్యలు తీసుకున్నారు. విజయ నగరం జిల్లా ఎస్పీ దీపిక పాటిల్, పార్వతీపురం జిల్లా అదనపు ఎస్పీ దిలీప్ కిరణ్, డి.ఎస్పీలు సుభాష్, హరితచంద్ర, నాగేశ్వరరావు, కృష్ణారావు, ఎస్బి సీఐ శ్రీనివాసరావు,సాలూరు సిఐలు ధనంజయ నాయుడు, నాగేశ్వరరావు, ఎస్ఐ పైడిరాజులు దగ్గరుండి పర్యవేక్షణ చేశారు. పార్వతీపురం ఆర్డీఓ హేమలత ఆధ్వర్యంలో మక్కువ, పార్వతీపురం, సీతానగరం, సాలూరు, బలిజిపేట, గరుగుబిల్లి, కొమరాడ, పాచిపెంట మండ లాల తహాశీల్దారు, డిప్యూటి తహాశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, ఆర్ఐలు, విఆర్ఓలు దగ్గరుండి పర్యవేక్షణ చేశారు. అమ్మవారిని రాష్ట్ర డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమశాఖా మంత్రి రాజన్నదొర, రాష్ట్ర స్పెషల్ సెక్రెటరీ టి ఎస్ ఎన్ మూర్తి, విజయ నగరం జిల్లా ఎస్పీ దీపిక పాటిల్,పార్వతీపురం మన్యం జిల్లా అదనపు ఎస్పీ దిలీప్ కిరణ్,మన్యం జిల్లా చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ సుధారాణి, పార్వతీపురం ఆర్డీఓ హేమలత, పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ జే. రామప్పలనాయుడు, విద్యుత్ శాఖ సిజీఎం మషిలామని, ఎస్ఈ పి.నాగేశ్వ రరావు, డిఈ హరి,మాజీ ఎమ్మెల్యే భంజదేవ్, కమిటీ ఛైర్మన్ పూడి దాలి నాయుడు, 8మంది సభ్యులు, తహాశీల్దార్ సూర్యనారాయణ, ఎంపిడిఓ దేవకుమార్, మక్కువ జెడ్పీటీసీ మావుడిశ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షులు రంగునాయుడు, సహకార సంఘం అధ్యక్షుడు మావుడి తిరుపతిరావు, ఈఓ రాధాకృష్ణ, సర్పంచ్ సింహాచలం, ఎంపిటిసి పోలి నాయుడు, వైద్యులు రఘు కుమార్,హరికృష్ణ, స్వాతి, విద్యుత్ శాఖ ఏఈలు శివశంకర్, దాసరి సింహాచలం, మక్కువ,పాచిపెంట, సాలూరు ఈఓఆర్డీలు, వివిధ మండలాల పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఓలు, మూడు జిల్లాల దేవాదాయశాఖ ఈఓలు, అధికారులు, సిబ్బంది అమ్మవారిని దర్శించుకున్నారు.

### పెద్దఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు

మంగళవారం జరిగిన శంబర సిరిమానోత్సవానికి పోలీసుశాఖ పెద్దఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసింది. సోమవారం శంబరజాతరకు విచ్చేసిన డిఐజి హరికృష్ణ భక్తులకోసం చేయ్యాల్సిన ఏర్పాట్లును అదనపు ఎస్పీ, డి.ఎస్పిలతోచర్చించారు. ఉదయం నుంచి ప్రదానగుడివద్ద భక్తులు వెళ్ళే నిర్దేశిత క్యూలలో చర్యలు తీసుకున్నారు. దీంతోపాటు వనంగుడి వద్ద కూడా పోలీస్ బందోబస్తుని నిర్వహించారు. ఊరేగింపు సమయంలోభక్తులకు ఇబ్బందులు కలగకుండా 850 మంది సిబ్బంది పర్యవేక్షించారు. సిరిమాను తిరిగే సమయంలో చీరలు, కొబ్బరికాయలు, అరటిపళ్లతో భక్తులు మొక్కులు చెల్లిస్తారు. ఈ క్రమంలో వారితో పాటు సేవకులకు ఇబ్బందులు లేకుండా కెమెరాలతో పాటు డ్రోన్ కెమెరాలను పోలీస్ శాఖ ఏర్పాటు చేసింది. విజయనగరం ఎస్పీ దిలీప్ పాటిల్ కూడా విచ్చేసి కొంతసేపు సిరిమాను ఉత్సవాన్ని పర్యవేక్షణచేసి సిరిమానును,పోలమాంబను దర్శించుకున్నారు. జిల్లా అదనపు ఎస్పీ దిలీప్ కిరణ్ అధ్వర్యంలో డి.ఎస్పీలు సుభాష్, నాగేశ్వరరావు, హరితచంద్ర, జివి కృష్ణారావు, ఎస్బి సిఐ శ్రీనివాసరావు, సాలూరు సీఐలు నాగేశ్వరరావు, ఎస్.ధనంజయనాయుడు, మక్కువ ఎస్ఐ జి.పైడిరాజు తదితరులు దగ్గరుండి బందోబస్తును పర్యవేక్షణ చేశారు. పెద్ద ఎత్తున ఆర్టీసిబస్సులు వివిధ డిపోల నుండి నడిపి ప్రయాణికులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకున్నారు. మన్యంజిల్లా ఏర్పడిన తరువాత అన్నిశాఖల అధికారుల సమన్వయంతో శంబర జాతర విజయవంతంగా జరిగింది.

## కేజిబీవీలో ఘనంగా బాలికా దినోత్సవం

విశాలాంధ్ర-కురుపాం: గుమ్మలక్ష్మీపురం కస్తూరిభా బాలికల విద్యాలయంలో జాతీయ బాలికా దినోత్సవం ను ప్రిన్సిపాల్ చుక్క. శ్రీ రంజని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణించి విశేషసేవలు అందిస్తున్న మహిళలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు బాలిక ,మహిళా సంరక్షణకు అమలు చేస్తున్న చట్టాలు వివరించారు.స్వాతంత్ర్య ఉద్యమం తో పాటుగా దేశ రాజకీయాలు లో కీలకపాత్ర పోషించిన మహిళలు ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఉత్తమ భవిష్యత్ కోసం విద్యార్థి దశనుంచీ ప్రణాళిక బద్ధంగా చదువుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు వేసిన వేషధారణలందరినీ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర-పార్వతీపురం: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని బుదవారం నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణ పై ఒకప్రకటన విడుదల చేశారు. బుధవారం 2 గంటలకు ఆర్.సి.ఎం (జిల్లా కార్యాలయాల సమూహం) కాంప్లెక్స్ లో కార్యక్రమం జరగనుందని చెప్పారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆమె తెలిపారు. ఓటర్ల దినోత్సవంను వేడుకగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. కళాశాల విద్యార్థుల బృందాలకు ఓటరు దినోత్సం భావనపై రంగోలి పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వేదిక వద్ద సెల్ఫి పాయింట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఓటరు ప్రతిజ్ఞ, ఉత్తమ బూత్ స్థాయి అధికారులకు ప్రశంసా పత్రాలు పంపిణీ, యువ ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ, సీనియర్ ఓటర్లకు సన్మాన కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు.

## మన్యం సహజ ఉత్పత్తిదారుల సీఈఓ శంకర్రావుకు అవార్డు

విశాలాంధ్ర-సీతంపేట: మండలం ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చిరుధాన్యాల సాగు మన్యం రైతులు అవగాహన 2023 సంవత్సరంకు మన్యం సహజ ఉత్పత్తిదారుల కంపెనీ సీఈవోగా పనిచేస్తున్న బి శంకర్రావు కు గుర్తింపుగా అవార్డున ఆంధ్రప్రదేశ్ నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ పి గోపాల్ చే అనకాపల్లిలో అవార్డు అందించారని తెలిపారు. మన్యం ప్రాంతంలో చిరు ధాన్యాలను సాగు చేసే విధంగా గిరిజన రైతులను ప్రోత్సహించడం గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి సహజ పంటలు మార్కెటింగ్ సదుపాయం కల్పించే విధంగా వారిని ప్రోత్సహించడం వీటన్నిటికీ గుర్తింపుగా ఐ ఎమ్ ఆర్ హైదరాబాద్ వారిచే ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషమని తెలిపారు. అవార్డు పొంద డానికి కృషి విజ్ఞాన్ కేంద్రం ఆమదాలవలస, ఐటీడీఏ సీతంపేట వారికి, ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావుకి కృతజ్ఞతలు తెలిపారు.

## సకాలంలో లక్ష్యాలు పూర్తిచేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: నిర్ణీత సమయంలో లక్ష్యాలు పూర్తిచేయాలని కలెక్టరు నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ శాఖల మండలస్థాయి అధికారులతో మంగళవారం కలెక్టరు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో వ్యవసాయ అనుబంధ శాఖలైన ఉద్యా నవన, పశు సంవత్సర్ధక, మత్స్య శాఖ, బిందుసేద్యంలలో అమలవుచున్న పథకాల పురోగతిని కలెక్టరు సమీక్షించారు. వ్యవసాయ శాఖలో రబీ పంటకు సంబంధించి ఇ-పంట నమో దు పూర్తిచేయాలని తెలిపారు. ఈ-పంట నమోదు, పి.ఎం. కిసాన్-ఇకెవైసీ నమోదులో అత్యల్ప పనితీరు కనబరచిన మండల వ్యవసాయ అధికారుల నుండి వివరణ కోరాలని, వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశిం చారు. ఇ-పంట నమోదు, పి.ఎం .కిసాన్- ఇ కెవైసీ ప్రక్రియను గురువారం నాటికి పూర్తిచేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల పనితీరును క్రోడీకరించుటకు ఏర్పాటుచేసిన వై.ఎస్.ఆర్. యాప్ నందు 15 రోజులలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఖరీఫ్ ధాన్యం ఇప్పటివరకు ఆరువేల అయిదు వందల టన్నుల మిగులు ధాన్యం కొనుగోలు చేయుటకు యాప్ నందు నమోదు జరిగిందని, ఇ-క్రాప్ నమోదు చేసి మిగిలిన ధాన్యం ఉంటే వాటి వివరాలను వెంటనే నమోదు చేయాలన్నారు.

## లక్ష్మీపురంలో రెండోరోజు గడప గడపకు ...

విశాలాంధ్ర-సీతానగరం: మండలం లోని లక్ష్మీపురం పంచాయతీలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో 'గడప గడపకు మన ప్రభుత్వ' కార్యక్రమంను రెండోరోజు మంగళ వారం నిర్వహించారు. ఎమ్మెల్యే జోగారావుకు సర్పంచ్ టి.సత్యవతి వెంకటరమణ, ఎంపిటిసి టి.పార్వతి గంగునాయుడు, మాజీఎంపీటీసి దాసరి నాగరత్నం, సురేష్, పువ్వల రాము సచివాలయం కన్వీనర్లు, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని వారి యోగక్షేమాలను తెలుసుకొని,వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై ఆరాతీశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు ఎంపీపీ బలగ రవణమ్మ శ్రీరాములు నాయుడు, జడ్పీటీసీ మామిడి బాబ్జి,మండల వైసీపీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, వైస్ ఎంపిపి సూర్యనారాయణ, ఎంపిడిఓ కృష్ణ మహేష్‌రెడ్డి, వైసీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతను పాటించండి : డీఎస్పీ కృష్ణారావు

విశాలాంధ్ర-పాలకొండ: ప్రతీ ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ జీవీకృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ (బాలుర)లో విద్యార్థినీ, విద్యార్థులకు రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ విద్యార్థి దశనుంచే ట్రాఫిక్ రూల్స్‌ను తెలుసుకొని నిబంధనలకు లోబడి వాహనాలు నడపాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ ఏ వాహనం కూడా నడుపరాదని హెచ్చరించారు. ప్రతీ ఒక్కరూ వారి వారి వాహనాలకు తగ్గ ధృవపత్రాలు కలిగిఉండాలని డ్రైవింగ్ అర్హత పొందేందుకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని సూచించారు. మైనర్‌లు వాహనాలు నడుపరాదని, ఒక వేళ వారికి వాహనాలు ఇచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ ఇన్స్‌పెక్టర్ కుమార్, ప్రసాద్, ఎస్ఐ డి. శివప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోర్డినేటర్ వి. అప్పారావు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, అధ్యాపకులు నారాయణరావు, డి.శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఉరితాళ్లతో రైతులు వినూత్న నిరసన

విశాలాంధ్ర-సీతానగరం: మండలం లోని పలు గ్రామాల్లో రైతుల వద్ద ఉండే ధాన్యం నిల్వలు కొను గోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం అంటిపేట రైతు భరోసా కేంద్రం వద్ద రైతులు ఉరితాడుతో వినూత్నంగా నిరసన చేపట్టారు. ధాన్యం కొనుగోలు చేయ కపోతే ఉరే శరణ్యమని అంటిపేట, రామవరం, వెంకట పురం, కాసా పేట, లచ్చయ్యపేట తదితర గ్రామా ల రైతులు తెలిపారు. ఆయా గ్రామా లలో 8నుండి పదివేల ధాన్యం బస్తాలున్నాయని రైతులు చెప్పారు. దీనిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారంతాకోరుతున్నారు. పండుగ నుండి ధాన్యం కొనుగోలు నిలిపి వేసిన సంగతి తెలిసిందే..

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడు పేటలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ యు.ఉషారాణి మాట్లాడుతూ బాలికలు విద్యాలోను, క్రీడలలో బాలురతో సమానంగా రానిస్తు న్నారన్నారు. మారుతున్న సమాజంలో బాలికలు కూడా, బాలురుతో సమానంగా ఏ రంగంలోనైనా కూడా మగవారికి ధీటుగా నిలబడి సాధించే సామర్థ్యత సామర్థ్యం పెంచు కుంటున్నారని తద్వారా ఏ విషయంలోనూ తీసిపోరని తెలిపారు. అలాగే బాలికలను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కృషితో పాటు ప్రోత్సాహం అందించాలని సూచించారు.అనంతరం పాం౯శాలలో ఉన్న బాలికలతో బక్కునాయుడుపేట గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యుద్ధవీరులకు జోహార్లు అర్పించిన యువరాజు బేబీ నాయన

విశాలాంధ్ర - బొబ్బిలి : బొబ్బిలి యుద్ధం జరిగి 265 సంవత్సరాలు పూర్తిచేసుకొని 266 వ సంవత్సరం లోకి అడుగుపెట్టిన సందర్భాన్ని పురష్కరించుకొని ఆనాటి వీరబొబ్బిలి మహావీరులు బొబ్బిలి రాజవంశీయులు అలాగే బొబ్బిలి రాజులకు వెన్నంటి ఉండి యుద్ధంలో వీరోచితంగా పోరాడి ప్రాణత్యాగాలు చేసిన బొబ్బిలి ప్రజలను స్మరిస్తూ మంగళవారం బొబ్బిలి యువరాజా ఆర్‌విఎస్‌కెకె.రంగారావు (బేబినాయన) బొబ్బిలిలో గల యుద్ధస్థంభం మరియు తాండ్ర. పాపారాయుడు ల విగ్రహానికి పుష్ప గుచ్చాలతో అలంకరించి వారి స్మృతులను గుర్తుచేసుకుంటూ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజుల అభిమానులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## దోస్త్ మేరా దోస్త్ ఆద్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - కురుపాం : గుమ్మ లక్ష్మీ పురం కి చెందిన దోస్త్ మేరా దోస్త్ బృంధం ఏజెన్సీ ప్రాంతంలో పెరిగిన చలి దృష్టి లో ఉంచుకుని పేదలకు, వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. గడచిన మూడేళ్ళ కాలంలో కరోనా విఫత్ మొదలు కునీ నేటి వరకు అనేక సేవలను ఈ బృంధం అందిస్తుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.గౌరీ శంకర్ ,దోస్త్ మేరా దోస్త్ అధ్యక్షుడు ప్రేమానంద్ ,బి.లక్ష్మీ నారాయణ, ఎద్దు. మురళి పాల్గొన్నారు.

## తంగలాం లో పీఎం కిసాన్, పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర - పాచిపెంట : జనవరి నెలలో పిఎం కిసాన్ మరియు రైతు భరోసా నిధులను విడుదల చేసే అవకాశం ఉందని ఎవరైతే లబ్ధిదారులు ఈ కేవైసీ చేయించుకుంటారో వాళ్లకు మాత్రమే వర్తిస్తుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు తెలిపారు మండలంలో ఇంకా ఈ కేవైసీ చేయించుకోని వారి సంఖ్య 450 మంది ఉండగా 90 మంది గ్రామాలలో లేరని బయట పనుల నిమిత్తం వెళ్లిపోయారని మరో వంద మంది ఫోన్ నెంబర్లు ఆధార్ తో అనుసంధానం చేసుకోలేదని వీరి సంఖ్య ఎక్కువగా తంగలాం గరిసిగుడ్డి చిట్టెలబ పరిధిలో ఉందని వీరంతా తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో విఏఏ.కిరణ్ వాలంటీర్ తిరుపతి మరియు రైతులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి అందజేత

విశాలాంధ్ర - పాలకొండ : మండలం డోలమడ గ్రామ పంచాయతీ వంకవాడ కాలనీకి చెందిన మందంగి సత్యవతి కుమా రుడు ప్రవీణ్ కుమార్ కరెంటు షాక్‌కు గురై ఆకస్మికంగా మృతిచెందడంతో దిక్కు తోచని పరిస్థితుల్లో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే వి. కళావతి అండగా ఉండి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ నిధి నుంచి రూ.3లక్షల చెక్కును మంగళవారం వండవ గ్రామంలో తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల కుటుంబాలకు సీఎం సహాయనిధి ఒక వరం లాంటి దని, గత చరిత్ర తీసుకుంటే ఎందరో సీఎంలు పనిచేశారని, కానీ ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే రికార్డుస్థాయిలో సీఎం సహాయ నిధి ప్రజలకు ఎక్కువగా సహాయం చేయడం చరిత్రలో నిలిచిపోయే అంశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆమెతోపాటు సర్పంచ్, బి.నాగమ్మ, బి.వెంకయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆదివాసి బాలింత మృతి బాధాకరం

విశాలాంధ్ర - సీతంపేట : మండలం రేగులగూడ కోలని లో బాలింత సవర కృష్ణవేణి ఇటీవల మృతి చెందగా నారీశక్తి అవార్డు గ్రహీత, టిడిపి నాయకులు వడాల భూదేవి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలింత మృతి చెందటం భాదకరం అన్నారు.శిశువు పరిస్థితిని భర్త శేఖరరావు ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిశువు కోసం తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. మన్యం ప్రాంతంలో ఇటీవల కాలంలో అనేకమంది రక్తహీనత, పౌష్టికాహార లోపంతో గర్భిణీ స్త్రీలు మృత్యువాత పడటం మాత శిశు మరణాలు ఎక్కువ అవుతున్నాయని వీటిపై ప్రభుత్వం దృష్టి సారించి నివారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిపుట్టి సర్పంచ్ సవర బాజన్న, రంగరాజన్, లక్ష్మీ,పెద్దంటి కరణ్, రాజకుమార్, తోట తవుడు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి : కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగర అభివృద్ధి, సుందరీకరణలో చాంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ భాగస్వామ్యం కావాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని ఉల్లి వీధిలో నూతనంగా నిర్మించిన చాంబర్ ఆఫ్ కామర్స్ భవనాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అలాగే నూతనంగా ఏర్పాటైన కార్యవర్గాన్ని అభినందించారు. అధ్యక్షుడిగా కాపుగంటి ప్రకాష్, కార్యదర్శిగా రవ్వా శ్రీనివాస్ తో పాటు నూతన కార్యవర్గం ఎన్నికయింది. కార్యవర్గ సభ్యులంతా ప్రమాణస్వీకారం చేశారు. అలాగే అనుబంధ సంఘాలు కూడా ప్రమాణ స్వీకారం చేశాయి. చాంబర్ ఆఫ్ కామర్స్ వెబ్సైట్ ను కోలగట్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947లో ఏర్పాటైన చాంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ దినదినం అభివృద్ధి చెంది ప్రజలకు, వ్యాపా రస్తులకు మంచి సేవలను అందిస్తోందని కొనియాడారు. నూతనంగా నిర్మించిన భవనం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. సంస్థ ఏర్పడి 75

ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంలో అన్ని సదుపాయాలతో కూడిన భవనాన్ని నిర్మించడం వెనుక సభ్యుల కృషి అభినందనీ యమన్నారు. సంస్థను గౌరవప్రదంలో తీర్చిదిద్ది ప్రజలకు, వ్యాపా రస్తులకు మంచి సేవలను అందిస్తుందన్నారు. అదే ఒరవడితో నూతన కార్యవర్గం ఛాంబర్ మనుగడను స్థిరంగా నిలపాలని ఆకాంక్షించారు. అన్ని సంస్థల సమిష్టి సహ కారంతోనే కరోనా విపత్కర పరిస్థితుల నుండి నగర ప్రజలను ఆదుకునేందుకు ఆస్కారం ఏర్పడిందన్నారు. సాధారణంగా ఒక వ్యక్తి చేయాలేని పనిని ఒక సంస్థగా సాధించవచ్చు న్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నగర అభివృద్ధిలో, సుందరీకరణలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ భాగస్వామ్యం ఎంతో అవస రమన్నారు. నూతన కార్యవర్గం నేతృత్వంలో సంస్థ మరింత అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. మహిళా, యువత భాగస్వామ్యాన్ని పెంచుతూ సంస్థను పటిష్టం చేయాలన్నారు .అలాగే మెంబర్ షిప్ లను పెంచడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. వ్యాపార పరంగానే కాకుండా సమాజ సేవకు చాంబర్ ఆఫ్ కామర్స్ సేవలు విస్తృతం కావాలన్నారు. ఏపీ ఫెడరేషన్ ఆఫ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ చైర్మన్ వక్కలగడ్డ భాస్కరరావు మాట్లాడుతూ ప్రభుత్వానికి, వ్యాపారులకు మధ్య వారిదిగా చాంబర్ ఆఫ్ కామర్స్ ఉంటుందన్నారు. అందువల్లనే రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ సమర్థ వంతమైన సేవలను అందిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కమిషనర్ రఘునాథరెడ్డి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, కాపుగంటి ప్రకాష్, రవ్వా శ్రీనివాస్, ముచ్చు రామలింగస్వామి, పూర్వ అధ్యక్షులు ఉసిరికల చంద్రశేఖర్, కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# వారాహి యాత్ర చరిత్ర సృష్టిస్తుంది : గురాన అయ్యలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేపడుతున్న వారాహి యాత్ర చరిత్రలో నిలిచి పోయే ఘట్టమని జనసేన నాయకుడు గురాన అయ్యలు అన్నారు. పవన్ కళ్యాణ్ చేపట్టనున్న వారాహి యాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ.. మంగళవారం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి కోవెలలో గురాన అయ్యలు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను ఆపేందుకే వైసీపీ ప్రభుత్వం జీవో నెంబర్ 1ను తీసుకు వచ్చిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం నియంతలా

వ్యవహరిస్తోందన్నారు. పవన్‌కు ఉన్న ప్రజాదరణను చూసి వైసీపీ నాయకుల గుండెల్లో రైళు పరుగెడుతు న్నాయన్నారు. పవన్ వారాహి వాహనాన్ని అడ్డుకోవాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ప్రజలే పవన్ కల్యాణ్‌ను ముందుకు నడిపిస్తారని చెప్పారు. ఏపీ ప్రజలను మిగిలిన రాష్ట్రాల ప్రజలు జాలిగా చూస్తున్నారని తెలిపారు. రాజకీయ దొంగలు ప్రజల భవిష్యత్‌ను దోచుకుం టున్నారని విమర్శించారు. ఏపీలో ప్రతీ పౌరుడిపై లక్ష రూపాయల అప్పు ఉందన్నారు. ఏపీ రాజకీయాల్ని మార్చే సామర్థ్యం జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కే ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం పవన్ వల్లే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి కాటం అశ్విని, జన సేన నాయకులు రవీంద్ర, కళ్యాణ్, హుస్సేన్ ఖాన్, లక్ష్మణ్, సురేష్, రామకృష్ణ, కులదీప్, పవన్ కుమార్, ఏంటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవల పర్యవేక్షణ కు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర - విజయనగరం : ఏ.పి.సేవా పోర్టల్ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు మరింత మెరుగ్గా అందించడానికి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని కలెక్టర్ సూర్య కుమారి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన కలెక్టర్ అక్కడి సిబ్బంది కి పలు సూచనాలను జారీ చేశారు. టీడ్కో, ఐ.సి.డి.ఎస్, పౌర సరఫరాల, నాడు నేడు, సర్వ శిక్షా అభియాన్, విద్యా, మధ్యాహ్న భోజనం, ఆరోగ్య శ్రీ, హౌసింగ్ తదితర శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, పనుల పురోగతిపై డైలీ నివేదికలను కలెక్టర్ కు ప్రతి రోజు అందించాలని సూచించారు. దీని ద్వారా ఎక్కడైనా అందవలసిన సేవలు ఆలస్యంగా అందినా, సరిగ్గా అందకపోయినా సరిదిద్దే వ్యవస్థ ఏర్పడుతుందని తెలిపారు. ప్రభుత్వ శాఖల నుండి అనేక యాప్ ల ద్వారా అందిన సమాచారాన్ని క్రోడీకరించి నివేదికలను తయారు చేయడం జరుగుతుందని, దీనివలన పని తీరును రియల్ టైం లో పర్యవేక్షించి, ఆయా శాఖలకు తగు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కంట్రోల్ రూమ్ సిబ్బంది అన్ని పథకాలు, కార్యక్రమాల పై అవగాహన కలిగించుకోవలన్నారు. కలెక్టర్ వెంట సి.పి.ఓ బాలాజీ, సచివాలయ సమన్వయాధికారి అశోక్ ఉన్నారు.

## లబ్ధిదారులకు ప్రాయోజిత పథకాలు అందజేత

విశాలాంధ్ర - శృంగవరపుకోట : రాష్ట్ర ప్రభు త్వం ద్వారా లబ్ధిదారులకు ప్రాయోజిత పథకాలు భేషుగ్గా అందుతున్నాయని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. పి.ఆర్.ఎస్. లెజిస్లేటివ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో రెండవ రోజైన మంగళవారం రాష్ట్రాల ఆర్థిక వనరులు అనే అంశంపై, న్యూఢిల్లీలో జరిగిన జాతీయ విధాన వర్క్‌షాప్ లో ఎమ్మెల్సీ ఇందు కూరి రఘురాజు పాల్గొన్నారు. రాష్ట్రాల ఆర్థిక పోకడలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, లబ్దిదారులకు ఆర్థిక ప్రయోజనాల బదిలీలు, మున్సిపాలిటీల ఆర్థిక వనరులు మొదలగు అంశాలపై ప్రసంగాలు, చర్చ జరిగింది. ఈ సందర్భముగా ఎమ్మెల్సీ ఇందు కూరి రఘురాజు వర్క్ షాప్ లో మాట్లాడుతూ లబ్దిదారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఆర్థిక ప్రయో జనాలు, ప్రభుత్వం పకడ్బందీగా అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు, లబ్దిదారులకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ వాటాను కలిపి అంది స్తున్న తీరును వివరించారు. అనంతరం పి.ఆర్.ఎస్.లెజిస్లేటివ్ రీసెర్చ్ సంస్థ డైరెక్టర్ మాధవన్, సదస్సు నిర్వాహకుడు మానవ్ ను కలిసారు. ఈ సదస్సులో విజయనగరం జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ పివివి సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు), దేశంలోని పలు రాష్ట్రాల నుండి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని విద్యాశాఖ రేషన్ డైరెక్టర్ జ్యోతి కుమారి అన్నారు. మంగళవారం మండలంలోని పెదబొండపల్లి ఉన్నత పాఠశాల ను ఆర్జెడి జ్యోతికుమారి ఆకస్మికంగా తనిఖీ చేసారు. 10వ తరగతి విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు నోట్స్‌లు సక్రమంగా తీర్చిదిద్దాలని వర్క్ బుక్ లను ఎప్పటికప్పుడు సరిదిద్ది విధ్యర్థులను మంచి విద్యార్థులగా తీర్చిదిద్దాలని ఆర్జెడి ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్జెడి జ్యోతి కుమారి మాట్లాడుతూ పదవ తరగతిలో విద్యార్థులు శాతం అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు విద్యార్థులకు సృజనాత్మక విద్యను అందించాలని తెలిపారు వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించే విధంగా ప్రణాళికలను రూపొందించు కోవాలని తెలిపారు ఏవైనా తెలియని విషయాలు ఉంటే ఉపాధ్యాయులను వెంటనే అడిగి తెలుసుకుని నివృత్తి చేసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన విషయంలో మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని తెలిపారు పాఠశాలలో మరుగుదొడ్లు పరిశుభ్రత ఉండే విధంగా చూడాలన్నారు విద్యాభివృద్ధికి ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పాటుపడాలని అన్నారు ఉన్నత అధికారులు ఇస్తున్న సూచన సలహాలు ఎప్పటికప్పుడు పాటించి వాటిని అమలు చేయ విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు ఈ తనిఖీ డిప్యూటీ డిఇఓ బ్రహ్మాజీ రావు, నల్ల తిరుపతి మండల విద్యాశాఖ అధికారి పివి ప్రసాద్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఐ.గౌరీ కేజీవో కర్రీ రోజా రమణి ఉపాధ్యాయులు అమరపు సూర్యనారాయణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో సత్తాచాటుతున్న కొప్పర దివ్య

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం బైపిసి గ్రూపు చదువుతున్న జియ్యమ్మవలస మండలం బిత్రపాడు గ్రామానికి చెందిన కొప్పర దివ్య ఆటలలో ఉన్నత ప్రతిభ చూపుతోంది. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 గేమ్స్ పోటీలలో వాలీబాల్ విభాగంలో రాష్ట్ర స్థాయి ఆటలకు ఎంపికయింది. అలాగే ఇటీవల జరిగిన ఆంధ్ర ప్రదేశ్ సిఎం కప్ ఆటల పోటీలలో వాలీబాల్ ఆటలో ఉన్నత ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచింది. నిన్న శ్రీకాకుళంలో జరిగిన అండర్ 19 విభాగంలోనూ షాట్ పుట్ ఈవెంట్ లో మూడవ స్థానంలో నిలిచి కొద్దిరోజులలో కడపలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఈ విద్యార్థినికి కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.తాతబాబు, ఇతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు అందరూ అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజు మాట్లాడుతూ విద్యార్థినికి ప్రోత్సాహాన్ని అందిస్తూ వివిధ స్థాయిలలో ఎక్కడ ఆటల పోటీలు జరిగిన పంపించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన

విశాలాంధ్ర - బొబ్బిలి : రోటరీ క్లబ్ అఫ్ బొబ్బిలి టైగర్స్ మరియు కారుణ్య ఫౌండేషన్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్ లఆధ్వర్యంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్, ఎదుట మెయిన్ రోడ్ పైన మరియు హాస్పిటల్ రోడ్డు వద్ద మున్సిపల్ కార్యాలయం వద్ద అందరికీ కనిపించే విధంగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేక మరియు అవగాహనకు సంబందించిన సచిత్రమైన హోర్డింగ్ ఏర్పాటుకు ప్రజల నుండి లభించింది.ఇలాంటి దూరాలవాట్ల గురించి ఎక్కువగా అవగాహన కల్పించేందుకు సామజిక బాధ్యత భావించి ముందుకు వచ్చి భారీ హోర్డింగ్ లు ఏర్పాటు చేసినందుకు సిఐ జైభీమ్ రోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ అధ్యక్షులు జేసీ రాజు, కార్యదర్శి శ్రీ హరి, సర్వీస్ ప్రాజెక్ట్ చైర్ గెంబలి శ్రీనివాస రావు మరియు రోటరీ సభ్యులు శంకర్రావు లు పాల్గొన్నరు.

## లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు

విశాలాంధ్ర - పాలకొండ : టీడీపీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. మంగళవారం పాలకొండ శ్రీకోటదుర్గమ్మ ఆలయంలో నారా లోకేష్ పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏపీ రాష్ట్రం ప్రస్తుతం గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుందని, సీఎం జగన్ నియంతలా పరిపాలన చేస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, వారి మనోభావాలను తెలుసుకొని రాష్ట్రంలో సుస్థిరమైన పాలన అందించేందుకు నారా లోకేష్ నడుంకట్టారని, ఆయన పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. అందులో భాగంగా జిల్లాలో దేవీ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, ఆ నేపథ్యంలో పాలకొండ కోటదుర్గమ్మను దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ఈయనతోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేజీబీవీను సందర్శించిన ఎంపీడీఓ

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో మంగళవారం తెర్లాం కెజీబీవీను ఎంపిడిఓ ఎస్ . రామకృష్ణ సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించారు. స్కూల్ స్టోర్ రూం, భోజన శాల, మరుగుదొడ్లను పరిశీలించారు. అదే విధంగా స్కూల్ లో నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవం లో పాల్గొని విద్యార్థులకు బాలికా దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఈ ఓ జే.తిర్నాదరావు, స్కూల్ ఎ.ఓ కల్యాణి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ రహదారి భద్రతా నియమాలు పాటించాలి

### ఎస్.కోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.సింహాద్రినాయుడు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ప్రజలందరూ కూడా రహదారి భద్రతా నియమాలు పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని శృంగవరపుకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ యస్ సింహాద్రి నాయుడు తెలియజేశారు. రహదారి భద్రత వారోత్సవాలు భాగంగా మంగళవారం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సింహాద్రి నాయుడు తాను స్వయంగా తయారుచేసిన క్విజ్ ప్రశ్నలను విద్యార్థులకు అడిగి సమాధానాలు రాబట్టారు. సింహాద్రి నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా రహదారి భద్రత నియమాలు పాటించాలని ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులకు తెలియజేసి ద్విచక్ర వాహనాల మీద ప్రయాణం చేసినప్పుడు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ లోవరాజు, పిఎంసి చైర్మన్ తగరంపూడి రమణ, ప్రధానోపాధ్యాయులు బి.లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సింహాద్రి నాయుడు, సబ్ ఇన్స్పెక్టర్ లోవరాజులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పిఎంసి చైర్మన్ తగరంపూడి రమణ, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎంపీపీ

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని వావిలపాడు గ్రామంలో ఈనెల 30, 31 తేదీలలో గ్రామ ఇలవేల్పు శ్రీ పరదేశిమాంబ తీర్థ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంటును మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు, వాలంపూడి ఎస్ఐ కె.రాజేష్‌లు మంగళవారం ప్రారంభించారు. ఈ క్రికెట్ పోటీలలో మొదటి మ్యాచ్‌గా ఏ.కొత్తపల్లి-వేచలం టీములతో టోర్నమెంటును ప్రారంభించడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో గెలిచిన టీములకు ప్రథమ బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ బహుమతి 6వేలు, తృతీయ బహుమతి 4 వేలతో పాటు టోపీలను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆడపా ఈశ్వరరావు వైసిపి నాయకులు బొడ్డు శ్రీనివాస్ బోజంకి శ్రీనివాస్ బీల సతీష్, నరేష్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ : రాష్ట్రంలో పంచాయతీలను ప్రభుత్వం నిర్వీర్యం చేసే పనిలో పడిందని, ప్రస్తుత పరిణామాలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 73,74, రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామ పంచాయతీలకు మునిసిపాలిటీ, జిల్లా పరిషత్లకు లభించిన విధులు, నిధులు, హక్కులని రాష్ట్ర ప్రభుత్వం తమ నవరత్నాల పథకాల కోసం హరించివేస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం మళ్లించడంతో సర్పంచులు ప్రజలకు కనిపించకుండా తిరుగుతున్నారని, సర్పంచులు,ఎంపీటీసీ, జడ్పీటీసీలు, ఛైర్మన్‌లు రాష్ట్రంలో ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రతినిధి అల్లంశెట్టి నాగభూషణం, నగర కార్యదర్శి పి.ఎల్.ఎన్. రాజు, పాలుపర్తి అప్పారావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో కొరవడిన పర్యవేక్షణ

విశాలాంధ్ర - బొబ్బిలి : తగు చర్యలు చేపట్టాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వలన విద్యార్థులకు మంచి ప్రమాణాల విద్య అందడం లేదని వారి బాధ్యత రాహిత్యం పై పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ అధికారులపై మండిపడిన తీరు, వారిపై తీసుకున్న చర్యలను బట్టి అర్థం అవుతుందని లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ మన విజయనగరం జిల్లాలో గతవారం పర్యటించిన పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ గారు రెండు రోజుల పర్యటనలో జిల్లాలో పాఠశాలలను తనిఖీ చేసి అధికారులపై చర్యలు తీసుకోవడంపై మన జిల్లాలో అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుందని అన్నారు. ఒకప్పుడు బాగా పాఠాలు చెప్పే ఉపాధ్యాయులను పౌర సమాజం ఘనంగా సత్కరించేది కానీ నేడు ఉపాధ్యాయులే తమ స్వచ్ఛంద సంస్థల తరపున రాజకీయ నాయకులకు, ప్రభుత్వ అధికారులకు పుష్పగుచ్చాలు ఇచ్చి సన్మానాలు చేస్తుంటే ఏమనాలో అర్థం కాని పరిస్థితి. ఇలాంటి వారిపై తగు చర్యలు చేపట్టాలని కోరారు.

## ఉపాధి హామి పనుల పరిశీలన

విశాలాంధ్ర - తెర్లాం : తెర్లాం గ్రామంలో జగ్గరాజు చెరువు చెరువులో జరుగుతున్న ఉపాధిహామీ పనులను మంగళవారం పరిశీలించిన రాజాం క్లస్టర్ ఏపీడీ పి. రాధ . ఈ సందర్భంగా వేతనదారులతో మాట్లా డుతూ పనిదినాలను సద్వినియోగం చేసుకోవాలని మరియు రెండు పూటలా పనికి వస్తేనే గరిష్ట వేతనం 257 పొందగలరు అని వేతనదారులుకు అవగాహనా కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో ఏపీడీతో పాటు ఏపీఓ, టీఏఎస్ ఎఫ్ఏ పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటీర్లకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - బొబ్బిలి : గ్రామాల్లో న్యాయ చట్టాల పైన ప్రజలకు అవగాహన కల్పించడానికి పారా లీగల్ వాలంటీర్ గా స్వచ్ఛందంగా పనిచేయడానికి పదవ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 31లోగా స్థానిక మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి టి వాసుదేవన్ వారికి దరఖాస్తులు చేసుకోవాలని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి టి వాసుదేవన్ తెలిపారు. పారా లీగల్ వాలంటీర్ గా చేరిన వారిక ఎటువంటి గౌరవ వేతనం కానీ, జీతం కానీ ఉండదని స్వచ్ఛందంగా సేవలు అందించాలని కోరారు. పారా లీగల్ వాలంటీర్‌గా స్వచ్ఛందంగా పనిచేయడానికి రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇతర విభాగాల్లో పనిచేసిన వారు కూడా తమ దరఖాస్తులు చేసుకోవచ్చని కోరారు.

## ఉచిత రేషన్ బియ్యం గడువు పొడిగింపు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : కేంద్రంలో ఉన్న భారతీయ జనతాపార్టీ గత కరోనాలో పేద ప్రజల కోసం ప్రారంభించిన ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (ఉచిత బియ్యం) పథకంను భారత ప్రధాని నరేందర్ మోడీ మళ్ళీ ఈ సంవత్సరంలో కూడా జనవరి నుండి డిసెంబర్ వరకూ పొడిగించారనీ విజయనగరం పట్టణంలో 14వ డివిజన్ పరిధిలో కొత్తపేట పులిగెడ్డ వారి వీధి, పద్మశాలి వీధిలో భారతీయ జనతాపార్టీ నార్త్ జోన్ అధ్యక్షులు ఇమంది సుధీర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఇంటింటికీ వెళ్ళి ప్రచారం చేయడం జరిగింది. ఇమంది సుధీర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో 3.50 కోట్ల పేద ప్రజలకు ఉచిత బియ్యంతో పాటు అందరికీ ఉచిత వ్యాక్సిన్లనూ, అర్హులైన పేదలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లనూ పంపిణీ చేశారనీ అలాగే ఇప్పుడు ఉచిత బియ్యం పథకాన్ని ఈ 2023 సంవత్సరంలో కూడా జనవరి నుండి డిసెంబర్ వరకూ పొడిగించారనీ కావున ప్రజలు అందరూ గమనించాలనీ ఈ జనవరిలో మీరు తీసుకున్న ఉచిత రేషన్ బియ్యం భారత ప్రధాని నరేందర్ మోడీ ఉచితంగా అందించినదే అని వాటిని మనం అంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రచారంలో బీజేపీ నాయకులు కుప్పిలి మోహన్ ఆచారి, మజ్జి రమేష్ , కూర్మారావు రిక్కా పైడిరాజు, సోము మహేష్, తాడి నానాజీ, రుద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## బాలికలు జాతీయ సంపద : జగన్నాథరావు

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్/బెలగాం : సమాజంలో బాలబాలికలు ఇద్దరూ సమానమే అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బగాది జగన్నాథ రావు అన్నారు. బాలికలు జాతీయ సంపద అని ఆయన అభివర్ణించారు. బాలికలు లేని ఇల్లు ఆనందాల హరివిల్లు కాదని ఆయన పేర్కొన్నారు. జాతీయ బాలికా దినోత్సవం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బాలబాలికలు ఇద్దరూ సమానమే అని అన్నారు. రకాల అపోహలు, సామాజిక రుగ్మతలను అనుసరించే వారు బాలురకు పెద్ద పీట వేయడం జరుగుతోందని ఆయన చెప్పారు. కుటుంబ బాధ్యతలు నిర్వహణలోనూ, వివిధ రంగాలలో రాణించడంలోను బాలికలు ఎవరికి తీసిపోరని ఆయన అన్నారు. ఆధునిక కాలంలో ఉన్నత పదవులు పొందుతూ చక్కని పాలనను అందించడంలో అందెవేసిన చేయిగా ఉన్నారని, అంతరిక్షం, రక్షణ, పోలీస్ శాఖల్లోను అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శిస్తూ ఔరా అనిపించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. చదువుల్లో గణిత శాస్త్రం, ఇతర శాస్త్రాలలో మంచి ప్రతిభ చూపుతున్నారని ఆయన చెప్పారు. బాలికల ఆవశ్యకతను సమాజం గుర్తించాలని, అపోహలు వదిలిపెట్టాలని ఆయన కోరారు. సమాజంలో అసమతౌల్యం ఉండరాదని, అది అనర్థాలకు దారి తీస్తుందని ఆయన చెప్పారు. కొన్ని రాష్ట్రాల్లో బాలబాలికల నిష్పత్తిలో విపరీతమైన వ్యత్యాసాలు ఉన్నాయని ఆయన వివరించారు. బాలబాలికలు ఇద్దరూ సమానమే అనే భావం అందరిలో రావాలని ఆయన పిలుపునిచ్చారు. అనేక కుటుంబాలకు ఆడ పిల్లలు అండగా నిలుస్తున్నారనే సత్యాన్ని మరువరాదని ఆయన చెప్పారు. కుటుంబాలకు మార్గదర్శత్వంలో మహిళలది అందె వేసిన చెయ్యి అన్నారు.